


# కరపత్రం


SINCE 2014

శనివారం ఆగస్ట్ 30 2025 సంపుటి :0 సంచిక :314 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు.

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.



### సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత




## సిఎంను కలిసిన ఓవైసీ బ్రదర్స్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ- సభ్యులు శక్రవారం ఆయన నివాసంలో కలిశారు. మిలాదున్ నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు



హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శు క్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు.

### అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుంది: ఆది శ్రీనివాస్




### వాట్సప్ స్క్రీన్ షేరింగ్‌తో జాగ్రత్త!

## పోలీసుల హెచ్చరిక




### హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం




## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం






- రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది
- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

### నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతున్నా: రాజాసింగ్

2 లో

### సరూర్‌నగర్‌లో దారుణం.. అర్ధరాత్రి ప్రియుడిని ఇంటికి పిలిచి భర్తను చంపిన భార్య

సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరామ్‌నగర్‌లో దారుణం చోటు చేసుకుంది.

2 లో

### పోచారం ప్రాజెక్టు వరద ఉద్ధృతి.. చిక్కుకున్న యువకులను రక్షించేందుకు ఆర్మీ యత్నాలు

మెదక్ జిల్లా హవేలీ ఘన్‌పూర్‌లోని పోచారం ప్రాజెక్టు వరద ఉద్ధృతితో పోచంరాల్ వద్ద చిక్కుకున్న 8 మంది యువకులను రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు.

2 లో

# సంపాదకీయం

## డబ్బు ఆడిస్తున్న ఇండో పాక్ క్రికెట్

'రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది తప్పకుండా క్రికెట్ క్రీడతో కలిసి కచ్చితంగా ప్రవహిస్తుంది. మరో పక్షం రోజుల్లో ఆసియా కప్ క్రికెట్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు అందరూ మరీ ముఖ్యంగా భారత్%-%పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లకు మోదీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు ద్వైపాక్షిక సంబంధాలు, బహుళ పాక్షిక ఈవెంట్స్ మధ్య ఒక విలక్షణ వ్యత్యాసాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. అంతేకాకుండా అవి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ఆతిథేయిగా భారత్‌ను ఎక్కువగా ఇష్టపడేట్టు కూడా చేస్తాయని ఆయన అన్నారు.మోదీ ప్రభుత్వం సూత్రబద్ధంగా 2012 నుంచి అనుసరిస్తున్న అలిఖిత మార్గదర్శక సూత్రాలకే అంటిపెట్టుకుని ఉన్నది: ఆనాటి నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో ఆడుతున్నవి మాత్రమే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రీడా సంబంధాలు సుదృఢమవ్వాలని సుదీర్ఘకాలంగా ఆకాంక్షిస్తున్న క్రికెట్ అభిమానిగా ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఎటువంటి ఆక్షేపణ లేకుండా స్వాగతిస్తున్నాను. ఈ విశాల ఉపఖండాన్ని క్రికెట్ ఏకం చేస్తున్నది. భిన్న వర్గాల ప్రజల మధ్య స్నేహ బంధాలను నిర్మిస్తోంది. ప్రజల మధ్య స్నేహసేతువులను నిర్మించేవి, నిర్మించగలిగేవి ఆటలే కదూ? క్రికెట్ అభిమానిగా నా మధుర జ్ఞాపకాలలో ముఖ్యమైనవి భారత్%-%పాకిస్థాన్ మ్యాచ్‌లే. కోట్లా స్టేడియంలో అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసుకోవడం, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో సచిన్ టెండూల్కర్ అనితర సాధ్యమైన బ్యాటింగ్ నుంచి షార్జాలో జావేద్ మియాందాద్ చివరి బంతి ఆరు పరుగులు దాకా, ఇండో%-%పాక్ క్రికెట్ వీక్షకులలో అంతిమ భావోద్వేగ ఆశా నిరాశలను ప్రస్ఫుటీకరిస్తుంది. ఆ ఉద్విగ్నతలలో కలహశీల గత, వర్తమాన చరిత్రలు బంధితమవుతాయి. ఒక ఇమ్రాన్ ఖాన్, ఒక సునీల్ గవాస్కర్ మధ్య, ఒక షోయబ్ అఖ్తర్, వీరేంద్ర సెహ్వాగ్ మధ్య పోటాపోటీ ఆట క్రికెట్ సౌందర్యాన్ని కళ్లకు గట్టిస్తుంది. ఆ ప్రామాణిక క్రీడా నైపుణ్య ప్రభావం ఆటస్థలం ఆవల కూడా అమితంగా ఉంటుంది.అయితే ఇప్పుడు ఆసియా కప్ క్రికెట్ రేకెత్తిస్తున్న భావోద్వేగాలు భిన్నమైనవి. కేవలం రెండు నెలల క్రితమే సంభావ్య అణుయుద్ధం అంచుల నుంచి వెనక్కి వెళ్లిన రెండు దేశాల క్రికెట్ టీమ్‌ల మధ్య జరగనున్న మ్యాచ్ ఇది. పహల్గాంలో సంభవించింది మాటల్లో చెప్పలేని రాక్షస చర్య. ఆసేతు హిమాచలం సకల భారతీయులను కలవరపెట్టిన దురాగతమది. అయినప్పటికీ పాకిస్థాన్ సైనిక రాజ్యం ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాము స్వయంగా ప్రోత్సహించిన ఉగ్రవాదం సృష్టించిన మహా బీభత్సానికి ఆ సైనిక రాజ్యం ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సుముఖత చూపలేదు. సామాన్య భారత పౌరులపై జరిగిన ఆ దాడిని 'తప్పుడు జెండా చర్య' (ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ %-% నిజమైన బాధ్యులను దాచిపెట్టి మరొక పార్టీ లేదా సంస్థపై నిందమోపే ఉద్దేశంతో నిర్వహించే రహస్య చర్య)గా అభివర్ణించేందుకు ఒక మొరటు ప్రయత్నం జరిగింది. ఉగ్రవాద సంస్థ లష్కర్ ప్రేరిత 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' క్రూరత్వాన్ని యథావిధిగా కప్పిపుచ్చారు. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ న్యాయబద్ధమైన ఆందోళనలను కనీస మాత్రంగానైనా అంగీకరించేందుకు కూడా తిరస్కరించడం జరిగింది. పహల్గాం ఘటనకు కొన్ని వారాల ముందు ద్విజాతి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా సమర్థించిన పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ భారత్ పట్ల విషం చిమ్మడాన్ని కొనసాగిస్తూ ఉండగానే ఆయనకు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు.ద్రోహ బుద్ధితో వ్యవహరించే పాక్ సైనిక%-%రాజ్యం కుట్రలు, కుతంత్రాలకు అంతర్జాతీయ క్రికెటర్లు ఎలా స్పందించాలి? 'వెయ్యి గాయాల'తో భారత్ రక్తమోడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజకీయ వ్యవస్థ అనాగరికత నుంచి స్ఫూర్తిదాయక క్రీడ క్రికెట్ విలక్షణత, స్వచ్ఛతను సంరక్షించడం సాధ్యమవుతుందా? సూత్రప్రాయంగా సాధ్యమే, వాస్తవంగా అయితే కానేకాదు. పహల్గాం దాడి తరువాత భారత ప్రజలకు సంఘీభావం, సహానుభూతి తెలుపుతూ పాకిస్థాన్ క్రికెట్ సమాజం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. చేయకపోగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆ ఉగ్రవాద దాడికి భారత సైన్యానిదే బాధ్యత అని ఆరోపించారు. ఇటువంటి నిందారోపణ చేసింది ఆయన ఒక్కరే కాదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ షాబాద్ షరీఫ్, ప్రభుత్వంలో మంత్రి కూడా అయిన మోహిసిన్ నఖ్వీ ఏమన్నారో చూడండి: 'పాకిస్థాన్ అణ్వాయుధ రాజ్యం. మాతో క్రికెట్ ఆడేందుకు తిరస్కరించే ధైర్యం భారత్‌కు లేదు. అలా తిరస్కరిస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో వారికి తెలుసు'.

## సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

మొదటిపేజీ తరువాయి

టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు- సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో -టె-ండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిదా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు. స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

## పోచారం ప్రాజెక్టు వరద ఉద్ధృతి.. చిక్కుకున్న యువకులను రక్షించేందుకు ఆర్మీ యత్నాలు

మొదటిపేజీ తరువాయి

హవేలీ ఘన్‌పూర్: మెదక్ జిల్లా హవేలీ ఘన్‌పూర్‌లోని పోచారం ప్రాజెక్టు వరద ఉద్ధృతితో పోచంరాల్ వద్ద చిక్కుకున్న 8 మంది యువకులను రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం లింగంపల్లికి చెందిన యువకులు వినాయకచవితి రోజు విగ్రహాన్ని తీసుకెళ్లేందుకు హవేలీ ఘన్‌పూర్ వచ్చారు. తిరిగివెళ్లే క్రమంలో పోచారం ప్రాజెక్టు వరదతో అక్కడి వంతెన తెగిపోయింది. అవతలి ఒడ్డున చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది సహకారంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆర్మీ సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు.

# జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

**రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి**

**జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ.1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే



ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు- అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరి స్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు- నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట సికింద్రాబాద్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. కార్యాలయాల్లో విధులు ముగించుకొని సాయంత్రం ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ఫ్లై ఓవర్ల కింద, బస్ స్టాప్‌ల వద్ద తలదాచుకున్నారు.

## వాట్సప్ స్క్రీన్ షేరింగ్‌తో జాగ్రత్త! పోలీసుల హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

సైబర్ మోసాలపై తెలంగాణ పోలీసులు ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా వారిలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ప్రముఖ మెసేజ్ యాప్ వాట్సప్ లో స్క్రీన్ షేరింగ్‌తో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

"కస్టమర్ సపోర్ట్, బ్యాంక్ సిబ్బంది పేరిట కాల్స్ చేసి వాట్సప్ స్క్రీన్ షేరింగ్ ఇవ్వాలని కోరితే అస్సలు నమ్మొద్దు. సాయం చేస్తామని నమ్మించి మీ అకౌంట్‌లోని డబ్బులు కాజేస్తారు జాగ్రత్త. ఖాతా వివరాలు, ఓటీపీ కాజేస్తారు. అపరిచిత కాల్స్‌తో అప్రమత్తంగా ఉండండి. ఎట్టిపరిస్థితుల్లో ఏమరపాటుగా ఉండొద్దు. మీ సన్నిహితులు, ఇంట్లోని పెద్దలకు ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించండి" అని పోలీసులు కోరారు.

వచ్చే సంవత్సరం మార్కెట్లోకి జియో ఐపీఓ

"వాట్సప్ మెసేజ్‌ను నమ్మి పెట్టుబడులు పెట్టే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తెలియని వాట్సప్ గ్రూపుల్లో చేరొద్దు. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్ నమ్మొద్దు. ఈజీమనీ ఆశతో ఎలాంటి లింక్‌లపైనా క్లిక్ చేయొద్దు. ఫేక్ స్క్రీన్‌షాట్స్, ఫేక్ యాప్‌లతో మోసగిస్తారు. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే APK ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లో డౌన్‌లోడ్ చేయకండి. అపరిచితుల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వకండి. పెట్టుబడి అనే కీలక నిర్ణయాన్ని అపరిచితుల సలహాలను నమ్మి తీసుకోవద్దు" అని పోలీసులు సూచించారు.

## నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన

తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిలపై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి గల్లీలో భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు- చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు- నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలివచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు- చేశారు.

## అసెంబ్లీలో కాళేశ్వరంపై

**చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుంది: ఆది శ్రీనివాస్**

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: "అసెంబ్లీలో కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి అడుగుతోంది. ఆనాడు అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదు"అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పీసీ ఘోష్ కమిషన్‌పై అసెంబ్లీలో చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుందని ఆ పార్టీ నేతలు భయపడుతున్నారని అన్నారు.

"కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ తానేనని కేసీఆర్ చెప్పుకొన్నారు. అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి గొప్పలకు పోయారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ హయాంలో కట్టారు.. వారి హయాంలోనే కూలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు ఉంచడానికి అసెంబ్లీలో చర్చకు పెడుతున్నాం. ఆ నివేదికను ఆపాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టుకు వెళ్లి భంగపడింది. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో తెలంగాణ ప్రతిష్ఠ గంగలో కలిసిపోయింది. మామ, అల్లుడు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ఏం సాధించారు? తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే ప్రజలు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన ఇంజినీర్ల వద్ద ఏసీబీ రూ.వందల కోట్లు పట్టుకుంది. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తోంది. భారత రాష్ట్ర సమితి అసెంబ్లీలో అన్ని విషయాలు చెప్పుకోవచ్చు"అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## సరూర్‌నగర్‌లో దారుణం.. అర్ధరాత్రి ప్రియుడిని ఇంటికి పిలిచి భర్తను చంపిన భార్య

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరామ్‌నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్-చిట్టికి 16ఏళ్ల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి కోదండరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శేఖర్ డ్రైవర్ కాగా, చిట్టి ఇళ్లలో పనిచేస్తోంది. వివాహేతర సంబంధంపై భర్త నిలదీయడంతో హత్యకు కుట్ర పన్నింది.అర్ధరాత్రి ప్రియుడిని ఇంటికి పిలిపించి అతని సాయంతో నిద్రలో ఉన్న భర్త శేఖర్‌ను హతమార్చింది. ఆ తర్వాత ఏమీ తెలియనట్టు డయల్ 100కు ఫోన్ చేసి నిద్రలోనే తన భర్త చనిపోయినట్టు చెప్పింది. భార్యపై అనుమానం వచ్చి పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం అంగీకరించింది. చిట్టిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పరారీలో ఉన్న ఆమె ప్రియుడు హరీశ్ కోసం గాలిస్తున్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఆగస్ట్ 30 2025

## హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వినోబా నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 29:**
వినాయక చవితి సందర్భంగా శ్రీ గణేష్ యువ మిత్ర మండలి వినోబా నగర్ ఆధ్వర్యంలో, టిఆర్ఎస్ నాయకులు వ్యాల హరీష్ రెడ్డి నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. హరీష్ రెడ్డి ఆహ్వానం మేరకు 28వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజలతో మమేకమై, వారందరిని సత్కరించి సేవా కార్యక్రమాలను ముందుండి నడిపించిన హరీష్ రెడ్డి పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తమ ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని హరీష్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షులు కొండ సురేష్, కందుగుల పోశెట్టి కుమార్, కందుగుల ఆకాష్, కుమార్, పొన్గంటి శశికాంత్, రాసమల నికిత్, ఎరుకల సుధీర్, పోయిల రవి, కందుగుల రాజేశ్వరరావు, బోడ వెంకటేష్ తదితరులు పాల్గొని హరీష్ రెడ్డి సేవా స్పూర్తిని అభినందించారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 28**



కరీంనగర్ పట్టణంలోని పారమిత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ద్యానచంద్ జన్మదినోత్సవ సందర్భంగా పారమిత పాఠశాలలడైరెక్టర్లు, ప్రధానోపాద్యాయులు, సమన్వయ కర్తలు , పి.ఇ.టి.లు మేజర్ ద్యానచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెల్గించారు. ఈ సందర్భంగా పాఠశాలలోఏర్పాటు చేసిన వివిధ క్రీడా కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ క్రీడా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు, రాష్ట్ర,జాతీయ క్రీడాకారులకు మిత్రులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, వినోద్ రావు,రాకేష్, టి.యస్వి.రమణ వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాద్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపీకృష్ణ, శ్రీకర్, శర్మిష్ట, కవిత ప్రసాద్ సమన్వయ కర్తలు,ఉపాద్యాయులు , పి.ఇ.టి లు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ పాటశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 28**



కోర జాన్సన్ పాటశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజుని పురస్కరించుకొని జాతీయ క్రీడ ధీనోత్సావాన్ని జరుపుకున్నారు. విద్యార్థిని ,విద్యార్థులు ,చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి లకు ఘనంగా స్వాగతం పలికి క్రీడా దీపంని స్కూల్ కెప్టెన్ స్పోర్ట్స్ కెప్టెన్ చైర్మన్, డైరెక్టర్లలకి అందించగా వారు దీపం ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు . తెలుగు బాషా ధీనోత్సవాన్ని పురస్కారించుకొని విద్యార్థులు ఉపన్యాసాలు, తెలుగు బాష గొప్పతనాన్ని తెలిపే గేయాలు పాడారు.ఈ సందర్భంగా పాటశాల యాజమాన్యం తెలుగు , పి.ఇ.టి ఉపాధ్యాయులకి శుభకాంక్షలు తెలియ చేసారు.

# విధి నిర్వహణకై బయలుదేరి ప్రమాదానికి గురైన ఉద్యోగస్తురాలు



## - గాయపడిన నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కానుకుంట పి హెచ్ సి లో నర్సింగ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న స్వర్ణలత ఈరోజు ఉదయము సుమారు ఎనిమిది 20 నిమిషాల పరిధిలో తన కుమారునితో ఉద్యోగానికి వెళ్తూ ఉండగా నూతనకల్ పోచమ్మ టెంపుల్ దాటిన తర్వాత రోడ్డుపై ఉన్న గుంతలు నీటితో కనిపించకుండా ఉండగా గుంతలో పడి ఆమెకు తీవ్ర గాయాలు అయినాయి వెంటనే అక్కడ ఉన్న ప్రజలు తన కుమారుడు అప్రమత్తమై కానుకుంట ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దెబ్బలు తగిలినచోట కట్టు కట్టి మెడిసిన్ ఇచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు ఆమెను తను నివసిస్తున్న మేడ్చల్ పట్టణంలోని బాలాజీ నగర్ కాలనీలో తన నివాసానికి తీసుకువెళ్ళారు. ఆమె కుమారుడు విశ్వాసరాజ్ ప్రస్తుతము గాయాలతో బాధపడుతున్న ఆమెకు సపర్యలు చేస్తున్నాడు.డాక్టర్లు సూచించిన ప్రకారం వివిధ టెస్టులు మరికొన్ని ఎక్స్ రేలు తీయించాల్సి ఉందని అతను తెలిపాడు.సమయానికి సహాయం అందించిన వారికి అతను కృతజ్ఞతలు తెలిపాడు.
డాక్టర్ల సలహా సూచనల ప్రకారం మందులు ఇస్తున్నామని అన్నాడు.

# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

## - ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 29:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారు.
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి.. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు.
కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మీనా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్సవాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా



కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు-తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తథ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గౌర్రె నర్సింగ్, గౌర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన హెల్త్ ఆఫీసర్ రత్నకుమారి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 29**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వినాయక గార్డెన్లో ఉద్యోగ విరమణ పొందిన హెల్త్ ఆఫీసులో రత్నకుమారి ఉద్యోగ జీవితం : చదివిన చదువుకు సార్ధకత చేకూర్చేందుకై తేది: 22-03-1991లో ప్రథమ నియామకం ఖమ్మం జిల్లా వేంసూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్/సి, తుమ్మూరు నందు రుజువు కాబడినారు. రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ పై బదిలీ కాబడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్/సి సింగభూపాలెం, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరినారు. 16 సం?లు సదీర్ఘకాలం అక్కడి పల్లె ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. సూర్యోదయముతో తోటలోని పుష్పములు విచ్చుకున్నట్లుగా రత్నకుమారి ని చూడగానే స్వస్థత పొందేవారు అక్కడి ప్రజలు 2010 లో ప్రభుత్వ ఆదేశానుసారము బదిలీ కాబడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రేగళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఎస్/సి కారుకొండ రామారం లో చేరినారు. 6 సం?లు అక్కడ మనసా వాచా కర్మణా సేవలందించి ఆత్మీయమైన అంతరంగాలను ఆవిష్కరించారు. 16-09-2016 లో ప్రమోషన్ పొంది 18-09-2016 న పెద్దపల్లి జిల్లా. జూలపల్లి మండలం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్ గా చేరినారు. ఆత్మీయమైన అంతరంగాలని ఆవిష్కరించి, అద్భుతమైన సేవలు అందించి 2020 లో బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరినారు. ప్రాణముకన్నా కర్తవ్యంమిన్న అనే భావనతో 2020 లో వచ్చిన కరోనా మహమ్మారిని ఎదుర్కొని వందలాది మంది రోగులను పరీక్షించి వారిలో ధైర్యాన్ని నింపి అమ్మలా ఆదరించిన మహొన్నత వ్యక్తి రత్నకుమారి ప్రభుత్వము తీసుకు వచ్చిన జీ.వో. 317 ద్వారా బదిలీ కాబడి కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2-01-2022 లో చేరి నేటి 31-08-2025 వరకు సుఖము కన్నా బహు జనహితమే మిన్న అనే భావనతో సేవలు అందించి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సేవాజీవి. మాసేవలు అనన్య సామాన్యమని చెప్పడం ఎంత మాత్రము అతిశయోక్తి కాదు.ఈ పదవి విరమణ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ,పి ఓ ఎం సి హెచ్ సన జవేరియా , వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ...



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు ఎరువుల దుకాణాల్లో యూరియా,ఎరువు బస్తాల రికార్డ్లు, గోదాంలోని సంచులను పరిశీలించారు. అనంతరం కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎరువుల దుకాణం డీలర్లు ఎఫ్ సిఓ 1985 చట్టం ప్రకారం ఎరువుల అమ్మకాలు జరపాలని, రిజిస్టర్లు సరిగ్గా మెయింటైన్ చేయాలని, రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎరువులను అక్రమ నిలువ చేసి కృత్రిమ కొరత సృష్టించవద్దని డీలర్లకు తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, ఏజీ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ సంపత్ పాల్గొన్నారు.?

## గంగమ్మ తల్లికి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని మూల వాగు లో ప్రవహిస్తున్న గంగమ్మ తల్లికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం పూలు, పసుపు, కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కుంటలు సమృద్ధిగా నిండాయని, అందులో భాగంగానే వేములవాడ మూల వాగు సమృద్ధిగా ప్రవహిస్తోందని, నిండుగా ప్రవహిస్తున్న గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగిందని, రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, బింగి మహేష్, పులి రాంబాబు గౌడ్, నాగుల విష్ణు ప్రసాద్, కట్కూరి శ్రీనివాస్, సాబీర్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష, పర్యవేక్షణ

- భక్తులకు సౌకర్యవంతంగా దర్శన ఏర్పాట్లు
- ఆలయ ఈవో రాధాబాయి





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం ఆలయ ఈవో రాధాబాయి అధికారులతో ఓపెన్ స్లాబ్, కళ్యాణ కట్ట, మెయిన్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతంగా దర్శనమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ శ్రీ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జి. శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్ది సంతోష్, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ అర్చకులు, వేద పండితులు, ఇన్చార్జి స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, చంద్రగిరి శరత్ కుమార్, తమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. భద్రత నిర్వహణ పై ఎస్పీఎఫ్ ఎస్ఐ మహేందర్ ఆలయ ఉద్యోగులతో చర్చించారు.

## రాజన్న దర్శించుకున్న పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం పరిగి శాసనసభ్యులు డా,, రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయం కల్యాణ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్, ప్రోటోకాల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ..






**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ , ఆగస్టు 29:**

కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం కుంకుమ పూజ , శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం , సోమవారం రోజున హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

## పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్యనారాయణ దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు






**కరపత్రం ప్రతినిధి ఇల్లంతకుంట ఆగస్టు 29**

కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు అలాగే కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా ఈ రోజు అలుగునూర్ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, ఏఎంసీ డైరెక్టర్ సూర్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ యూత్ నాయకులు సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా నిండుకుండలా జిల్లాలో చెరువులు కలెక్టర్


- వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త
- పోలీసులు, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**

అధికారుల అప్రమత్తంగా ఉండాలి.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండుకుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురైె నాయని ఇతర చెరువులు తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు.వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ , పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## ఆటో యూనియన్ వినాయకుడిని దర్శించుకున్న ట్రాఫిక్ ఎస్ఐ



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ తిప్పాపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు, వారి సిబ్బందితో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఎస్సైని శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి రాజు, కార్యదర్శి అక్కెనపల్లి శ్రీను, కోశాధికారి ఎస్కే సాబీర్, పులివెందుల మల్లేశం, నలిగేటి లింగయ్య బొడ్డు లక్ష్మణ్, షేక్ యూసఫ్, ఎస్ డి అన్వర్, ఎస్ డి మునుస్ , సందెల దేవయ్య బొజ్జ సోజన్, దుంపట్ట నరసయ్య ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి గ్రామ కార్యదర్శి నాగరాజు



**కరపత్రం ప్రతినిధి వీణవంక ఆగస్టు 29**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లో గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టుపడ్డాడు. వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు నిర్మాణం జరిగిన ఇంటికి నెంబర్ ఇవ్వడానికి లంచం అడిగారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. ఈ తరుణంలోనే ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఏ ప్రభుత్వ అధికారి అయిన లంచం డిమాండ్ చేస్తే 1064 నెంబర్ కి సమాచారం అందించాలని కోరారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.కార్యదర్శి కుంభం నాగరాజు ఏసీబీకి పట్టుబడ్డాడని తెలుసుకున్న గ్రామస్తులు పంచాయతీ కార్యాలయానికి చేరుకొని టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి సగర సంఘం జిల్లా కమిటీ పరామర్శ



**కరపత్రం ప్రతినిధి వీణవంక : ఆగస్టు 29**

వీణవంక మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప ఇటీవల మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితర నాయకులు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ కుటుంబానికి 50 కేజీల బియ్యం, నూనె ప్యాకెట్లు అందజేశారు. వారి వెంట సగర సంఘం నాయకులు బొడిపెల్లి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు..



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడవ రోజు శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరువు, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు నియోజకవర్గాలలో వినాయక మండపాల వద్ద భక్తులు పనిమాతులకు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి గణపయ్య దీవెనలను అందుకున్నారు. జోగిపేట పట్టణంలోని వాసవి నగర్ కాలనీలో మహారాజ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆ యూత్ వారి ఆహ్వానం మేరకు బీఆర్ఏస్ సీనియర్ నాయకులు జిన్న విజయ్ కుమార్ హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన వర్ష బీభత్సవాల నుంచి అందరిని రక్షించి, పాడిపంటలను కాపాడాలని గణపయ్యని వేడుకున్నారు. అనంతరం ఆయనను నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాపల శశికిరణ్, అఖిల్ యాదవ్, గుర్మీత్ సింగ్, వరుణ్, శివ, అఖిల్, ఓంకార్, సన్నీ, బన్నీ తోపాటు కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.